షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
1st Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
సంపుటి : 2 సంచిక : 130 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 24 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 130 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 24 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-

# పోలవరానికి సీఎం చంద్రబాబు



**27వ తేదీ ఉదయం 10 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో సీఎం చంద్రబాబు పోలవరం చేరుకుంటారు.**

**పోలవరం ప్రాజెక్ట్‌ను పరిశీలించి.. ప్రాజెక్ట్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించనున్నారు.**

**కూటమి ప్రభుత్వం కొలువు తిరిన తర్వాత.. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం వ్యూహాత్మకంగా అడుగులు**

**ఇప్పటికే రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్రం సైతం ఇతోధికంగా సాయం అందిస్తుంది.**

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్ట్‌ను మరోసారి సందర్శించనున్నారు. మార్చి 27వ తేదీ ఉదయం 10 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో సీఎం చంద్రబాబు పోలవరం చేరుకుంటారు. ఆ రోజు ఉదయం 11.00 గంటలకు ఆయన ప్రాజెక్ట్ సైట్‌కు చేరుకుంటారు. అనంతరం పోలవరం ప్రాజెక్ట్‌ను పరిశీలించి.. ప్రాజెక్ట్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు - మిగతా3లో



# రాష్ట్రవ్యాప్తంగా ఇఫ్తార్ విందు

- 27 న విజయవాడలో రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్
- నిధులు విడుదల చేసిన ప్రభుత్వం
- ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల
- ఇఫ్తార్ ను జిల్లాస్థాయిలో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రణాళికాబద్ధంగా పకడ్బందీగా నిర్వహించాలని మైనార్టీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే. హర్షవర్ధన్ ఉత్తర్వులు జారీ



**అమరావతి**


పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ. 1.50 కోట్లు నిధులను విడుదల చేసింది. ఈ మేరకు మైనారిటీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే హర్షవర్ధన్ ఉత్తరులు జారీ చేశారు. ముస్లిం మైనార్టీల కు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన రంజాన్ మాసంలో సాయంకాలం ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవాడలో ఎంజీ రోడ్డులో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించేందుకు నిర్ణయించారు. - మిగతా3లో



## నోట్ల కట్టల ఆరోపణలు నిరాధారం

- జస్టిస్ యశ్వంత్ వర్మ
- తనకు, తన కుటుంబానికి ఆ నగదుతో ఎలాంటి సంబంధం లేదు
- తమపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, అర్ధరహితం
- "స్టోర్ రూంలో నేను కానీ, నా కుటుంబ సభ్యులు కానీ ఎలాంటి నగదు ఉంచలేదు
- మాకు చెందిన నగదు దొరికిందన్న ఆరోపణల్లో వాస్తవం లేదు"

## ఇండియా గేట్, రాష్ట్రపతి భవన్.. అంతటా అంధకారం..



ఈ ఏడాది 19వ ఎర్త్ అవర్ ప్రపంచ జల దినోత్సవంతో పాటు జరిగింది.

ఎర్త్ అవర్ సందర్భంగా రాత్రి 8.30 గంటల నుండి 9.30 గంటల వరకు చారిత్రక ప్రాంతాల్లో విద్యుత్ ఉపకరణాలను ఆపివేయడం ద్వారా ఢిల్లీలో దాదాపు 269 మెగావాట్ల విద్యుత్తును ఆదా చేశారు

# త్వరలో వైద్య శాఖలో పోస్టుల భర్తీ

ప్రభుత్వంలోని అన్ని శాఖలు అప్పుల్లో కురుకుపోయి ఉన్నాయి

గతంలో ఇక్కడ పని చేసిన మంత్రి చాలా బిజీ బిజీగా పనులు చేశారు

రానున్న ఆర్థిక సంవత్సరంలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజ్ పూర్తి చేస్తామని హామీ



**పల్నాడు**

వైద్యశాఖలో త్వరలో సిబ్బంది కొరతను నియామకాల ద్వారా అధిగమిస్తామని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్ తెలిపారు.గత ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఆరోగ్యశాఖపై రూ.6500 కోట్లు అప్పులు చేసి తల మీద పెట్టి వెళ్ళిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ - మిగతా3లో



# వాణిజ్య ఒప్పందాలు వాస్తవం

- భారత్ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం
- అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల్లో వాణిజ్య ఒప్పందాలు చాలా కీలకం
- అయితే ఇందువల్ల ఒనగూరే ప్రయోజనాలను చాలా జాగ్రత్తగా బేరీజు వేసుకోవాలి
- భారత ప్రభుత్వం ప్రస్తుతం మూడు కీలక వాణిజ్య ఒప్పందాలపై సంప్రదింపులు జరుపుతోంది

# పెద్దిరెడ్డికి వరుస కష్టాలు



**తిరుపతి :** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ పునాదులు కదులుతున్నాయి. మొసలికి నీళ్లలో బలం ఉన్నట్టు.. పుంగనూరు అడ్డాగా దశాబ్దాలుగా పెద్దిరెడ్డిదే పెత్తనం కొనసాగింది. మైనింగ్ నుంచి లిక్కర్ వరకు.. ఆయనదే హవా. ఆయన చెప్పిందే శాసనం. కను సైగలతో పుంగనూరు నియోజకవర్గాన్ని, ఉమ్మడి చిత్తూరు జిల్లాను ఏలారు పెద్దిరెడ్డి. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం పతనం కావడంతో.. పెద్దిరెడ్డి పాపాల పుట్ట పగులుతోంది. వరుస కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రెడ్ బుక్ పేర్లను బయటకు తీస్తుండటంతో.. పెద్దిరెడ్డితో పాటు ఇన్నాళ్లూ ఆయన అడుగులకు మడుగులు ఒత్తిన కొందరు ఖాకీల కూసాలు సైతం కదులుతున్నాయి. తాజాగా జరిగిన ఓ మర్డర్.. చిత్తూరు పోలీస్ డిపార్ట్‌మెంట్‌నే షేక్ చేసింది. ఇన్నాళ్లూ పొలిటికల్ పెద్దలకు ఊడిగం చేసిన పోలీసుల స్థానాలు మారాయి. పనిలో పనిగా.. చిత్తూరు జిల్లా యంత్రాంగం మొత్తాన్ని ప్రక్షాళన చేస్తోంది పోలీస్ శాఖ.ఒకరు, ఇద్దరూ కాదు. ఏకంగా చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఏకంగా 264 మంది పోలీసులను రాత్రికి రాత్రే బదిలీ చేసింది ప్రభుత్వం. కౌన్సిలింగ్ గట్రా లేకుండా.. ఒక్క ఆర్డర్‌తో అందరినీ ఆర్డర్ లో పెట్టింది. జిల్లాలోని ప్రతీ పీఎస్‌లోనూ ట్రాన్స్‌ఫర్స్ జరిగాయి. పుంగనూరు పోలీస్ స్టేషన్ లో ఏకంగా 20 మందిపై వేటు పడింది. పుంగనూరు నియోజకవర్గం వ్యాప్తంగా 60 మంది ఖాకీలు బదిలీ అయ్యారు. తీవ్ర ఆరోపణలు ఉండి, పెద్దిరెడ్డి మనుషులుగా ముద్ర ఉన్న సిబ్బందిని సుదూర ప్రాంతాలకు పంపించారు. కొందరిని కుప్పం, రాళ్ల బూదుగూరుల ఖూలకు బదిలీ చేశారు. చిత్తూరు మహిళా స్టేషన్లో పని చేస్తున్న వారికి, రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్న పలువురికి.. పుంగనూరులో పోస్టింగ్ ఇచ్చారు.ఇంతటి సంచలన నిర్ణయానికి కారణం ఇటీవల చిత్తూరులో జరిగిన టీడీపీ కార్యకర్త రామకృష్ణ దారుణ హత్య. ఈ మర్డర్ ను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ఇంకా వెయిట్ అండ్ సీ విధానం సరికాదని.. బదిలీ కొరడా ఝులిపించింది. ఏకకాలంలో.. ఏకంగా 264 మంది పోలీసులను బదిలీ చేయడం మాత్రం మామూలు విషయం కానే కాదు. శాంతిభద్రతల మేటర్ లో సర్కారు ఎంత సీరియస్ గా ఉందో చెప్పకనే చెప్పింది.చిత్తూరు జిల్లాలో పోలీసుల పని తీరుపై ప్రభుత్వం కొంతకాలంగా తీవ్ర అసంతృప్తితో ఉంది. శాంతిభద్రతల విషయంలో పోలీసులు చాలా నిర్లక్ష్యంగా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. టీడీపీ నేతలపై దాడులు జరుగుతున్నా పోలీసులు పట్టనట్టు ఉంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే.. ఈ సంచలన నిర్ణయం అంటున్నారు. కానిస్టేబుల్ లతో పాటు సీఐ, ఎస్సై స్థాయి అధికారులు కూడా ఈ లిస్ట్ లో ఉన్నారు.గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో పని చేసిన నర్సింహులు అనే ఎస్సై తీరు తీవ్ర వివాదాస్పదమైంది. ఆనాటి పెద్దల అండ చూసుకుని రెచ్చిపోయాడని అంటారు. ఓ ఎన్నారైని అక్రమ అరెస్ట్ చేసి.. అతను విదేశాలకు వెళ్లకుండా అడ్డుకున్నాడని.. అతని నుంచి 3 లక్షలు బలవంతంగా వసూల్ చేశారనే ఆరోపణ ఉంది. ఓ భార్యాభర్తల గొడవలో జోక్యం చేసుకుని.. ఆ భార్యతో పుస్తెలతాడు అమ్మించి మరీ డబ్బులు లాగేసుకున్నాడని అంటారు. ప్రభుత్వం మారాక ఆ అరాచక ఎస్సై నర్సింహులుపై సస్పెన్షన్ వేటు పడింది. లేటెస్ట్ గా.. 264 మంది పోలీసుల బదిలీలతో.. పుంగనూరుతో పాటు చిత్తూరు జిల్లా వ్యాప్తంగా లా అండ్ ఆర్డర్ ను ఆర్డర్ లో పెట్టే పని ప్రారంభించింది. ఈ బదిలీల వేటుతో పరోక్షంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెత్తనానికి చెక్ పెట్టినట్టేనని అంటున్నారు. రెడ్ బుక్ ఎఫెక్ట్ ఎట్టా ఉంటాదో ఇప్పటికైనా పెద్దిరెడ్డికి తెలిసొచ్చుంటుందిగా? పోలీసులు సరే.. మరి నెక్ట్స్ టార్గెట్ పెద్దాయనేనా?

# 'లావు శ్రీకృష్ణదేవరాయలు.. నా కాల్ డేటాను తీశారు'

**పల్నాడు జిల్లా:** తనపై ఏసీబీకి ఫిర్యాదు చేసిన వారిని తాను ఎప్పుడూ చూడలేదని.. కూటమి నేతల డైరెక్షన్‌లోనే తనపై ఏసీబీ కేసు నమోదు చేసిందని మాజీ మంత్రి విడదల రజిని అన్నారు. ఆదివారం ఆమె చిలకలూరిపేటలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆదేశాలతోనే ఏసీబీ కేసు పెట్టారని మండిపడ్డారు. "నన్ను, నా కుటుంబాన్ని ఎంపీ కృష్ణదేవరాయులు ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నా కాల్ డేటాను తీశారు. ఆయన ఒత్తిడితోనే కాల్‌డేటా తీసినట్లు పోలీసులు ఒప్పుకున్నారు. ఫిర్యాదు చేసిన వారితో నాకెలాంటి సంబంధం లేదు" అని విడదల రజిని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ అరాచకాలు తారాస్థాయికి చేరాయి. నాపై ఏసీబీ అక్రమంగా కేసు నమోదు చేసింది. కూటమి నేతల బెదిరింపులకు నేను భయపడను. ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చాను. రెడ్ బుక్ పాలనలో నన్ను టార్గెట్ చేశారు. అక్రమ కేసులు పెడుతున్నారు. అదిగో రజిని.. ఇదిగో రజిని అంటూ ఆవు కథలు చెబుతున్నారు. ఏసీబీ కేసులో ఫిర్యాదుదారులను ఇంతవరకూ నేను కలవ లేదు. రెడ్ బుక్ పాలనకు పరాకాష్టే ఈ ఏసీబీ కేసు" అని రజిని మండిపడ్డారు. "ఏసీబీ కేసులో ఫిర్యాదుదారుడు టీడీపీ వ్యక్తి. మార్కెట్ ఏజెన్సిని పెట్టి నాపై కేసులను పెట్టిస్తున్నారు. ఈ కథకు మొత్తం డైరెక్టర్ ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు. అక్రమంగా వ్యాపారం చేసుకోవడానికి ఫిర్యాదు దారులకు



సహకరిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. నేనంటే ఎంపీ శ్రీకృష్ణదేవరాయలకు ఎక్కువ కోపమే. 2020లో గురజాల డీఎస్పీ, సీఐలకు లంచం ఇచ్చి నాతో పాటు నా కుటుంబ సభ్యుల కాల్ డేటాను తీయించారు. బీసీ మహిళ, ఎమ్మెల్యే అయిన నా కాల్ డేటాను తీయించారు. నా వ్యక్తి గత జీవితంలో ఎందుకు రావాలనుకున్నారో తెలియదు. మీ ఇంటిలో ఉన్న ఆడపిల్లల కాల్ డేటా తీస్తే ఎలా ఉంటుందో ఆలోచించండి. అంతటి నీచుడు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు" అని విడదల రజిని ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ ఎంపీని ప్రశ్నించారు. అప్పుడే ఆయన మనసులో శ్రీకృష్ణదేవరాయలు నమ్మకాన్ని కోల్పోయారు. అప్పటి నుండి ఎంపీ నాపై కక్ష పెంచుకున్నాడు. పది నెలల నుండి ఒకే ఫిర్యాదును పదేపదే అందరికి ఇప్పించారు. ప్రస్తుతం విజిలెన్స్ ఎస్పీగా ఉన్న శ్రావణ్ టీడీపీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు కొడుకు. ఆ ఎస్పీ ఇచ్చే విజిలెన్స్ నివేదిక ఏవిధంగా ఉంటుందో ఆలోచించండి. ఆయన ఇచ్చిన రిపోర్ట్ తెలుగుదేశం రిపోర్ట్. అవినీతి ఘనాపాటి ప్రత్తిపాటి... నా మీద, జర్మనీలో ఉండే నా మరిది మీద అక్రమ కేసులు పెట్టించారు. నా మామ కారుపై దాడి చేయించారు. ఎవరూ ఎటువంటి వారో అందరికి తెలుసు. నా కళ్లలో భయం చూద్దామనుకుంటున్నారు. ఇటువంటి వాళ్లను చూస్తే నాకు భయమనిపించదు" అని విడదల రజిని చెప్పారు. లావు రత్తయ్య అంటే నాకు గౌరవం. శ్రీకృష్ణదేవరాయలు వైజాగ్‌లో చెరువు భూములను కొట్టేసేందుకు ప్రయత్నిస్తున్నారు. పోసానిని రాష్ట్రమంతా తిప్పి ఇబ్బందిపెట్టారు. వడ్లమూడి యూనివర్సిటీ నుంచి చిలకలూరిపేట ఎంత దూరమో? చిలకలూరిపేట నుంచి వడ్లమూడి యూనివర్సిటీ అంతే దూరం. శ్రీకృష్ణదేవరాయలు ఇది గుర్తుపెట్టుకోవాలి" అని విడదల రజిని హెచ్చరించారు.

# విశాఖ స్టేడియంపై పొలిటికల్ గేమ్



విశాఖపట్టణం : విశాఖ క్రికెట్ స్టేడియం పేరు మార్పుపై వైఎస్సార్‌సీపీ నేతలు నానా రచ్చ చేస్తున్నారు. అటు, టీడీపీ సైతం స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తుండటంతో రచ్చ రంజుగా మారింది.విశాఖ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంపై ఏపీలో పొలిటికల్ గేమ్ నడుస్తోంది. స్టేడియంకు వైఎస్సార్ పేరు తీసేయడమే లేటెస్ట్ వివాదానికి కారణం. మా నాయకుడి పేరు తొలగిస్తారంటూ వైసీపీ నేతలు తప్పుబడుతున్నారు. మేటర్ విశాఖ స్టేడియం గురించి కాబట్టి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ రెడ్డి ఈ గొడవను లీడ్ చేస్తున్నారు. మీడియా ముందు గొంతు చించుకోవడంతో పాటు.. పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యక్ష ఆందోళనలకు రెడీ అవుతున్నారు.విశాఖ స్టేడియంకు వైఎస్సార్ పేరు తీసిపడేయడంపై సోషల్ మీడియాలో ఇరు వర్గాలు బౌన్సర్లు, సిక్సర్లతో పొలిటికల్ గేమ్ ఆడుతున్నారు. పేరు మార్చితే.. ఆ నొప్పి ఎలా ఉంటుందో ఇప్పుడు తెలిసొస్తుందా అంటూ వైసీపీని కవ్విస్తున్నారు టీడీపీ, జనసేన వారియర్స్. గతంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో ఎన్టీఆర్ పేరు తీసేసి.. వైఎస్సార్ అని పెట్టడాన్ని గుర్తు చేసి కామెంట్లతో కుమ్మేస్తున్నారు.1986లో హెల్త్ యూనివర్సిటీని స్థాపించిందే అప్పటి సీఎం నందమూరి తారకరామారావు. అందుకే, ఆయన పేరు మీద ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అని పెట్టడంలో లాజిక్ ఉంది. అలాంటి ఎన్టీఆర్ పేరును తీసేసి.. గత సీఎం జగన్ తన తండ్రి పేరుతో వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చిన మేటర్ ను ఇప్పుడు మళ్లీ తెరమీదకు తెస్తున్నారు. ఆనాడు ఆయన చేసింది తప్పు కానప్పుడు.. ఇప్పుడు విశాఖ క్రికెట్ స్టేడియంకు వైఎస్సార్ పేరు తీసేయడం కూడా తప్పు కాదని వాదిస్తున్నారు. వైజాగ్ స్టేడియం వైఎస్సార్ ఏమైనా కట్టించాడా? ఆయన పేరు ఎందుకు పెట్టారంటూ గట్టి ఫైటే నడుస్తోంది సోషల్ మీడియాలో. అది ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కు సంబంధించిన స్టేడియం కాబట్టి ౦అం పేరు మీదుగా ఉండటమే కరెక్ట్ అంటూ వైసీపీకి స్ట్రాంగ్ కౌంటర్లు పడుతున్నాయి.పేరులో ఏముందిలే అని పంతానికి పోకుండా.. పవర్ లేనప్పుడు సైలెంట్‌గా పడుండాలి కానీ.. కాదూ కూడదు.. వైఎస్సార్ పేరు తీయొద్దు.. రోడ్ల మీదకు వస్తాం.. రచ్చ చేస్తాం.. అంటే కుదరదు. ఇక్కడుంది కూటమి ప్రభుత్వం. తాట తీస్తారు జాగ్రత్త.. అంటూ తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు జగన్ అభిమానులను ఓ ఆటాడుకుంటున్నారు. దమ్ముంటే విశాఖ స్టేడియంకు రండి.. అసలైన ఆడుదాం ఆంధ్రా అంటే ఏంటో చూపిస్తాం అంటూ సవాళ్లు విసురుతున్నారు.

## పోలవరానికి సీఎం చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

సమీక్ష నిర్వహించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 3.00 గంటలకు ఆయన పోలవరం ప్రాజెక్ట్ సైటును సందర్శించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3.15 గంటకు విజయవాడకు సీఎం చంద్రబాబు తిరుగు ప్రయాణం కానున్నారు. ఇక అదే రోజు.. అంటే గురువారం సాయంత్రం ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇవ్వనుంది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. ఆ తర్వాత ఉండవల్లిలోని తన నివాసానికి సీఎం చంద్రబాబు చేరుకొనున్నారు. కూటమి ప్రభుత్వం కోలువు తిరిన తర్వాత.. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగా ఇప్పటికే రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్రం సైతం ఇతోధికంగా సాయం అందిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్ పురోగతిపై జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించనున్నారు. ఇక 2014–19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం సైతం ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులను సమీక్ష నిర్వహించేది. దీంతో సోమవారాన్ని పోలవారంగా నాటి ప్రభుత్వం పరిగణించేది. ఇక గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ఎంత వరకు వచ్చిందంటే.. చెప్పే నాథుడే లేకుండా పోయారు. ఆ ప్రభుత్వ హయాంలో పని చేసిన ఇద్దరు జలవనరుల శాఖ మంత్రులు అనిల్ కుమార్ యాదవ్, అంబటి రాంబాబులు మాటలకే పరిమితమైన సంగతి అందరికి తెలిసిందే. 2024 మే, జూన్ మాసంలో జరిగిన ఎన్నికల్లో కూటమికి రాష్ట్ర ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రాజధాని అమరావతి, పోలవరంప్రాజెక్ట్ పనుల వేగం పుంజుకున్నాయి.

## త్వరలో వైద్య శాఖలో పోస్టుల భర్తీ

-మొదటిపేజీ తరువాయి

ఆర్థిక పరిస్థితి బాగా లేదని ఆయన పెదవి విరిచారు. ఆదివారం పల్నాడు జిల్లాలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పి.సత్యకుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వంలోని అన్ని శాఖలు అప్పుల్లో కురుకుపోయి ఉన్నాయని చెప్పారు.

గతంలో ఇక్కడ పని చేసిన మంత్రి చాలా బిజీ బిజీగా పనులు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ నిర్మాణానికి రూ.195 కోట్లు ఇస్తే..గత ప్రభుత్వం రూ.197 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని..అంటే వారు ఖర్చు పెట్టింది రూ.2కోట్లు మాత్రమేనని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

రానున్న ఆర్థిక సంవత్సరంలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజ్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నాణ్యమైన వైద్యం కోసం 175 నియోజకవర్గల్లో 100 పడకల ఆసుపత్రులు నిర్మిస్తామన్నారు. గత ప్రభుత్వం %చీ=+ూ% నిధులను సైతం దుర్వినియోగం చేసిందని చెప్పారు. క్యాన్సర్ బాధితుల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రములో లేని విధంగా క్యాన్సర్ బాధితులకు వైద్యం అందిస్తున్నామని మంత్రి వై. సత్యకుమార్ తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఇఫ్తార్ విందు

-మొదటిపేజీ తరువాయి



రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు రానున్న 4, 5 రోజులలో జిల్లా స్థాయి ఇఫ్తార్ కార్యక్రమాన్ని వారికి అనువైన రోజున నిర్వహిస్తారు. ఇఫ్తార్ ను జిల్లాస్థాయిలో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రణాళికాబద్ధంగా ఘనంగా నిర్వహించాలని మైనార్టీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే. హర్షవర్ధన్ ఉత్తర్వులు జారీ చేశారు. విజయవాడ ఎంజీ రోడ్డు ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లోసెంటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేయబోయే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కార్యక్రమానికి రూ. 75 లక్షలు మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం విడుదల చేసిన మొత్తంలో మిగతా రూ. 75 లక్షలు మొత్తాన్ని జిల్లాల వారీగా కేటాయించి ఆయా జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో జిల్లాస్థాయిలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించేందు కు కార్యాచరణ రూపొందించా రు. జిల్లాలలో ముస్లిం మైనారి టీల జనాభా ప్రాతిపదికన ఇఫ్తార్ కోసం నిధుల కేటాయింపు జరిగింది. శ్రీకాకుళంకు రూ. 1.50 లక్షలు, విజయనగరం కు రూ. 1.50 లక్షలు, మన్యం కు రూ. 1 లక్ష, అల్లూరి సీతారామరాజు జిల్లాకు రూ. 1 లక్ష, విశాఖపట్నంకు రూ.3 లక్షలు, అనకాపల్లి కి రూ.2 లక్షలు, కాకినాడకు రూ.3 లక్షలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమకు రూ.3 లక్షలు, తూర్పుగోదావరి కి రూ.3 లక్షలు, పశ్చిమగోదావరి కి రూ.3 లక్షలు, ఏలూరుకురూ.3 లక్షలు, కృష్ణా కు రూ.3 లక్షలు, గుంటూరుకు రూ.4 లక్షలు, బాపట్ల కు రూ.3 లక్షలు, పల్నాడుకు రూ.3 లక్షలు, ప్రకాశం రూ.3 లక్షలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుకు రూ.5లక్షలు, కర్నూల్ కు రూ.4 లక్షలు, నంద్యాల కు రూ.5 లక్షలు, అనంతపురంకు రూ.3. 50 లక్షలు, శ్రీ సత్య సాయిజిల్లాకు రూ.3 లక్షలు, వైఎస్ఆర్ కడపకురూ.3.50 లక్షలు, అన్నమయ్య జిల్లాకు రూ.4లక్షలు, చిత్తూరు కు రూ.3 లక్షలు, శ్రీ బాలాజీ జిల్లా కు రూ.3 లక్షలు ప్రకారం జిల్లా స్థాయి ఇఫ్తార్ నిర్వహణకు నిధులు కేటాయిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లకు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అప్పజెప్పింది.

## స్వాతంత్ర్య సమర వీరులకు సీఎం చంద్రబాబు నివాళి

**అమరావతి:** భారతజాతికి స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించడానికి 23 ఏళ్ల వయసులోనే వీరోచిత పోరాటలు చేసి.. యువ హృదయాలపై చెరగని ముద్ర వేసిన స్వాతంత్ర్య సమర వీరులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కి ప్రాణత్యాగం చేసిన షహీద్ దివాస్ సందర్భంగా ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారి సంస్మృతికి నివాళులర్పిద్దామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

భగత్ సింగ్ సుఖ్ దేవ్, రాజ్ గురు. వాళ్ల పేర్లు వింటే చాలు ప్రతి భారతీయుడి గుండె గర్వంతో నిండిపోతుంది. ఈ ముగ్గురూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత కోసం పోరాడిన మహావీరులు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలనే అర్పించారు. అలాంటి త్యాగమూర్తులను ఈ రోజు మన దేశం స్మరించుకుంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. స్వేచ్ఛ, న్యాయం కోసం వారు నిర్భయంగా చేసిన కృషి మనందరికీ స్ఫూర్తి అని ఆయన అన్నారు. ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారికి ప్రధాని మోదీ ఘనంగా నివాళులర్పించారు. భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు.. ఈ ముగ్గురూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత కోసం పోరాడిన మహావీరులు. వీరి పేర్లు వింటేనే భారతీయుల రక్తం దేశభక్తితో ఉప్పొంగిపోతుంది. అలాంటి దేశభక్తులను ఉరి తీసిన రోజు నేడే. 23 మార్చి, 1931న అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం వారిని ఉరితీసింది. 17, డిసెంబర్ 1928న బ్రిటన్ అధికారి శాండర్స్‌ను హత్య చేయడం, పార్లమెంట్‌లో బాంబులు వేయడం వంటి కారణాలను చూపి ముగ్గురినీ ఉరితీశారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఏటా ఆ రోజును అమరవీరుల దినోత్సవం (షహీద్ దివస్)గా జరుపుకుంటారు. ారతదేశ స్వాతంత్ర్య పోరాటం కేవలం రాజకీయ పోరాటంతోనే కాదు లక్షలాది మంది విప్లవకారుల ప్రాణ త్యాగాలతోనూ ముడిపడి ఉంది. ఎంతో మంది వీరులు నిస్సంకోచంగా, తృణప్రాయంగా భరతమాత కోసం ప్రాణాలను అర్పించారు. అలాగే భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు సైతం దేశ స్వేచ్ఛ కోసం సంతోషంగా ప్రాణాలను త్యాగం చేశారు. వారి ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర పోరాటం మరింతగా విజృంభించింది. వారిని ఉరితీశారని తెలుసుకున్న ప్రతి భారతీయుడూ కథం తొక్కాడు. లక్షలు, కోట్లుగా రోడ్లపైకి వచ్చి ఆందోళకు దిగారు. ఎట్టకేలకు బ్రిటీష్ సామ్రాజ్య మెడలు వంచి దేశానికి విముక్తి కల్పించారు. భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల బలిదానం దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య పోరాటాన్ని మరింత తీవ్రతరం చేసింది. భారత్ విముక్తికి బాటలు వేసింది. దీంతో ప్రతి ఏడాది మార్చి 23న అమరవీరుల దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజున వారి త్యాగాలను స్మరించుకుంటారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం



జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్
ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన
ఎస్పీ ఏ ఆర్ దామోదర్
ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 23)

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రంజాన్ ఉపవాసాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు కల్యాణ మండపంలో ఆదివారం ముస్లిం పోలీసు సిబ్బందికి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారు హాజరై, ఇఫ్తార్ విందును స్వీకరించారు. మౌజన్ ఎస్.కె అబ్దుల్లా ప్రార్థన చేయించి, అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందు మత సామరస్యాన్ని చాటిందని, ఈ విందులో ముస్లిం పోలీసు అధికారులు , సిబ్బందితో పాటు ఇతర పోలీసు అధికారులు సైతం పాల్గొన్నారన్నారు. ముస్లిం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొనటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పండుగ అనేది ఏ మతానికి సంబంధించినది అయినా దాని వెనక ఒక సందేశం దాగి ఉంటుందని, ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి బోధిస్తుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదర భావాన్ని పెంపొందిస్తాయన్నారు. రంజాన్ మాసం త్యాగానికి, దానధర్మాలకు, దైవచింతనకు ప్రతీక అని, ఈ మాసంలో ఉపవాస దీక్షలు, ప్రార్థనలు చేయడం ద్వారా మనలోని చెడు ఆలోచనలను, అలవాట్లను విడిచిపెట్టి మంచి మార్గంలో నడవడానికి దోహదం చేస్తుందన్నారు. ఉపవాసాలు ఉండే ముస్లింలు వేసవి కాలంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలు అన్ని పండుగలను ప్రశాంత వాతావరణంలో కలిసి మెలిసి ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో (అడ్మిన్) కె నాగేశ్వరరావు, (తరువాయి 4లో...)

## రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన వారే

# తూట్లు పొడుస్తున్నారు

ప్రజలకు ఇచ్చిన ప్రాథమిక హక్కులను కాల రాస్తున్నారు
రాష్ట్రాల హక్కులను చిదిమి వేస్తున్నారు
కొత్త వ్యవసాయ మార్కెటింగ్ చట్టంలో ఎంఎస్పి ఊసే లేకపోవడం దుర్మార్గం
కంపెనీలకు మేలు చేసేలా వ్యవసాయ ధరల భీమా పథకం
గణనీయంగా విద్యుత్ బిల్లుల పెంపులో తెరచాటున మోడీ
దేశంలో మతసామరస్యానికి బిజెపి తూట్లు
సుప్రీంకోర్టు తీర్పును కూడా ధిక్కరిస్తూ బుల్డోజర్లతో ముస్లింల ఇళ్లు కూల్చివేత
దేశంలో 80% మీడియా బిజెపి అనుకూల కార్పొరేట్ల చేతుల్లోనే
మోడీ బినామీ అదాని
రాజ్యాంగానికి విరుద్ధంగా దేశ సంపదను ఆదానికి అప్పగిస్తున్న మోడీ
సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్,
మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రిశ్వరరావు ధ్వజం
జూలైలో విద్యార్థులు, యువజనులకు రాజ్యాంగం
నాకేమిచ్చింది అనే అంశం పై వక్తృత్వపు పోటీలు
ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు వెల్లడి
ఒంగోలులో విజయవంతంగా భారత రాజ్యాంగం కనీస అవగాహనపై సదస్సు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 23)

సుప్రీంకోర్టు జడ్జిల నుంచి జిల్లా జడ్జిల వరకు, రాష్ట్రపతి నుంచి మున్సిపల్ కౌన్సిలర్ వరకు రాజ్యాంగంపై ప్రమాణ స్వీకారం చేసిన వారే, అధికారం చేపట్టిన వెంటనే అదే రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్, వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డీ శోభనాదీశ్వరరావు ధ్వజమెత్తారు. ఒంగోలులోని ఆచార్య రంగా భవన్ లో ఆదివారం ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం కనీస అవగాహన పై సదస్సు, విద్యార్థులకు యువజనలకు రాజ్యాంగం సమాజానికి ఏమిచ్చింది అనే అంశంపై వత్రుత్వ పోటీల నిర్వహణ సమావేశం నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వడ్డే శోభనాదీశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల విధేయులమై ఉంటామని, నమ్మకంతో ఉంటామని, వ్యక్తిత్వ ధర్మాన్ని పాటిస్తానని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన వారే నేటి దేశంలో భారత రాజ్యాంగం సక్రమంగా అమలు కాకుండా మోకాలు అడ్డుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 ప్రకారం చట్టం దృష్టిలో ప్రజలందరూ సమానమే అన్నారు. ఆర్టికల్ 15 ప్రకారం కులం, మతం, ప్రాంతీయ భేదం, ఆర్థిక స్థోమతలతో సంబంధం లేకుండా అందర్నీ సమానంగా చూడాలని చెబుతుంది. కానీ నేడు దేశంలో రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన సాగుతుందన్నారు. దేశ సరిహద్దు దేశాల నుండి దేశంలోకి వలస వచ్చే హిందూ, క్రిస్టియన్, జైనులు, బౌద్ధులు వంటి అందరికీ దేశ పౌరసత్వం ఇస్తున్న పాలకులు, ముస్లింలకు మాత్రం ఇవ్వకపోవడం రాజ్యాంగ విరుద్ధం కాదా అని ప్రశ్నించారు. దేశంలోకి వచ్చిన వారిని ఎక్కడ పుట్టారో, ఎప్పుడు పుట్టారో వంటి వాటిపై సర్టిఫికెట్ తెచ్చుకోమనటం దుర్మార్గమన్నారు. ఇది దేశ ఫెడరల్ వ్యవస్థకు వ్యతిరేకమన్నారు. రాజ్యాంగం కేంద్రానికి, రాష్ట్రాలకు, ఉభయులకు కలిపి కొన్ని హక్కులు ఇచ్చిందన్నారు. వ్యవసాయం, మార్కెటింగ్ రాష్ట్రాల పరిధిలో ఉండగా, వారిని సంప్రదించకుండా కేంద్రం ఏకపక్షంగా మూడు నెలల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చింది అన్నారు. దీనికి వ్యతిరేకంగా వేలం విప్పిన రైతు సంఘాల నాయకులపై, రైతులపై ఆందోళనలు చేయనీకుండా రోడ్లపై మేకులు గుచ్చారన్నారు. భాష్ప వాయువులు ప్రయోగించారన్నారు. కర్ణభేరీలు పగిలేలా ధ్వనులు చేశారన్నారు. చివరకు ఉత్తరప్రదేశ్ ఎన్నికలను గమనంలో ఉంచుకొని రైతుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించి అమలు చేస్తామని రాతపూర్వకమైన హామీ ఇచ్చారు అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా దొడ్డి దారిలో నేషనల్ పాలసీ ఫ్రేమ్ వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్ అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. అయితే ఈ చట్టంలో డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు చెప్పబడిన, అలాగే పార్లమెంటరీ కమిటీ సూచించిన విధంగా ఎక్కడ ఎం ఎస్ పి ఊసే లేకపోవడం దుర్మార్గమన్నారు. (తరువాయి 4లో...)

# ఉబ్బా అశోక్‌కు ఘన సత్కారం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 23)

ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షుడిగా ఉబ్బా అశోక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం పొదిలి పట్టణంలోని శ్రీ మంజునాథ ఎసి ఫంక్షన్ హాలు నందు జరిగిన షణ్ముఖ వెలుగు దినపత్రిక విలేకరుల సమావేశంలో షణ్ముఖ వెలుగు స్టాఫ్ ఫోటోగ్రాఫర్ ఉబ్బా అశోక్‌ను శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. తొలుత యాజమాన్యం ఏర్పాటు చేసిన కేక్‌ను అశోక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విలేకరులు అశోక్‌కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ ఉబ్బా అశోక్ జర్నలిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేయాలని తెలిపారు. భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ వెలుగు దిన పత్రిక ఎడిటర్ ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్, విలేకరులు ఎంఎన్ రెడ్డి, గోపిశెట్టి గోపినాధుడు, షేక్ అన్వర్ హుస్సేన్, చంటి, మాచర్ల, దయాకర్, విలేకరులు, అశోక్ మిత్ర బృందం పాల్గొన్నారు. (తరువాయి 4లో...)





# ఒక్క రూపాయికే భూగర్భ డ్రైనేజీ కనక్షన్


## రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 23)

రాష్ట్రంలో భూగర్భ డ్రైనేజీ అందుబాటులో ఉన్న పట్టణాల్లో కనెక్షన్‌ను కేవలం ఒక రూపాయి కే అందించనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆదివారం తెల్లవారుజాము నుండి మంత్రి నారాయణ నగరంలోని ఎన్ టి ఆర్ నగర్ లోని మూడు జెండాల పార్క్, ఈ ఎస్ ఎల్ ఆర్ పార్క్, రాయపుపాలెం ప్రాథమిక పాఠశాల, వేపదొరువు పార్క్, మల్లెల సంజీవయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాల ఏసీ నగర్ లోని మాగుంట సుబ్బరామిరెడ్డి పార్క్, బాజీతోట, ఏసీ నగర్ లలోని ప్రాథమిక పాఠశాలలు, ఆదిత్య నగర్ లోని ఎస్పీ బాలసుబ్రమణ్యం పార్క్, జగదీష్ నగర్ పార్క్, నుడా పార్క్ తదితర పార్కులలో ఏర్పాటు చేస్తున్న జిమ్ ఎక్విప్మెంట్, వాకింగ్ ట్రాక్స్ తదితర పనుల పురోగతిని మంత్రి స్వయంగా పరిశీలించారు. ఆటస్థలాలు అనువుగా ఉన్న పాఠశాలల్లో బాస్కెట్బాల్, వాలీబాల్ కోర్టులను ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గతంలో తాము అధికారంలో ఉన్న 2014-19 లో రాష్ట్రంలోని 110 మున్సిపాలిటీల్లో పార్కులను, సెంట్రల్ లైటింగ్ సిస్టం ను అభివృద్ధి చేశామన్నారు. అయితే తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్వహణ లోపాలతో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదాన్ని అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర పేరు తో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంను నిర్వహిస్తున్నామని, పరిశుభ్రతపై ప్రజలందరికీ అవగాహన కలిగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నెల్లూరు నగర అభివృద్ధి ధ్యేయంగా అన్ని పార్కుల్లో జిమ్ ఎక్విప్మెంట్, అనువైన చోట వాకింగ్ ట్రాక్, షటిల్ కోర్టు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజల కోరిక మేరకు వారి అవసరాలు వారి ద్వారానే నేరుగా తెలుసుకొని అందుకు అనుగుణంగా పార్కులను, పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. అదేవిధంగా భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ ఏర్పాటుకు గతంలో ఐదు వేలుగా ఫీజు వసూలు చేసేవారని, ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఒక రూపాయికే కనెక్షన్ ను అందిస్తున్నామన్నారు. అయితే వారి ఇంటిలోని పైప్లైన్ ఖర్చు వారే భరించాల్సి ఉంటుందన్నారు. దోమలు లేని నగరంగా తీర్చిదిద్దాలంటే భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుతోనే (తరువాయి 4లో...)

# రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన వారే తూట్లు పొడుస్తున్నారు



ఏప్రిల్ 13వ తేదీన విజయవాడలో మతసామరస్యం కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై జాతీయస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు దేశంలోని పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్టు వివరించారు. జిల్లా నుండి పెద్ద ఎత్తున సదస్సుకు ప్రజల హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు, రైతులు నష్టపోకుండా గత ప్రభుత్వాలు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసావన్నారు. కానీ కొత్త చట్టంలో ఆ విషయం ఎక్కడ పొందుపరచలేదన్నారు. వ్యవసాయ ధరల భీమా పెట్టుబడి పథకం రైతులను సమస్యల నుండి కాపాడుతుందని పాలకులు పేర్కొవటం దుర్మార్గమన్నారు. ఈ బీమా పథకాలు రైతుల సంక్షేమం కోసం కాకుండా కంపెనీల లాభాల కోసం అన్న తీరుగా ఉన్నాయన్నారు. అలాగే జులై మాసంలో రాజ్యాంగం సమాజానికి ఏమిచ్చింది అనే అంశంపై విద్యార్థులకు, యువజనులకు రెండు విభాగాలలో వతృత్వ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు కూడా అందిస్తామన్నారు. విజయవాడ సిద్ధార్థ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య చెన్నుపాటి దివాకర్ బాబు మాట్లాడుతూ ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యుత్ శాఖ విషయంలో రాష్ట్రాలకు ఎటువంటి సమాచారం లేకుండా, కోవిడ్ సమయంలో, ప్రజలు ఎవరు బయటకు రాని సమయంలో, గౌతమ్ అదాని కార్యాలయంలో తయారుచేసిన విద్యుత్ సవరణ బిల్లు 2020 ఆర్డినెన్స్ ను ప్రజలు నెత్తిన రుద్దారన్నారు. ప్రజల పన్నుల రూపంలో వచ్చిన ఆదాయంతో, బ్యాంకుల అప్పులతో, ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూట్ ద్వారా తెచ్చిన అప్పులతో దేశంలో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్లను, ట్రాన్స్ఫార్మర్లను, విద్యుత్ పవర్ లైన్లను, పవర్ గ్రిడ్ లను కారు చౌకగా బుక్ వ్యాల్యూకు మానిటైజేషన్ పేరుతో అమ్మి వేయటం కేంద్ర ప్రభుత్వం ప్రజలకు చేసిన తీరని ద్రోహం అన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చెప్పిన తీరుగా తూచా తప్పకుండా విద్యుత్ సవరణ బిల్లు 2020 అమలు చేసి ప్రజలపై విద్యుత్ భారాలను పోయారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం, మీడియా జగన్ ను దోషిగా చూపే తప్ప, తెర వెనుక ఉన్న మోడీని ఎక్కడ నిందించిన పాపాన పోలేదు అన్నారు. నేటికీ విద్యుత్ రంగంలో అదే పాలసీ కొనసాగటం కోసమెరుపు అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలో మతసామరస్యాన్ని తుంగలో తొక్కుతుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను బేకాతర్ చేస్తూ ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ముస్లిం మైనార్టీ ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తుందన్నారు. దేశంలో అధికార బిజెపి, దాని అనుకూల కార్పోరేట్ శక్తుల అరాచకాలను బయటకు రానీయకుండా మీడియాను సైతం తమ గుప్పెట్లో పెట్టుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ పి జి ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావాలి సుధాకర్ రావు మాట్లాడుతూ 1947 లో స్వాతంత్రం వచ్చిన సమయంలో దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ భారతీయులే అన్నారు. దేశంలో ఒక్క శాతంగా ఉన్న ధనవంతుల చేతుల్లో 47% దేశ సంపద ఉందన్నారు. దేశంలోని సహజ సంపద, సహజ వనరులు దేశ ప్రజల అభివృద్ధికి దక్కాలని రాజ్యాంగం తెలిపింది అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి పద్మ మాట్లాడుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా మోడీ ప్రభుత్వం దేశంలోని 12 పోర్టులు, ఆరు విమానాశ్రయాలు అదానికి కట్ట పెట్టారన్నారు. కొన్ని వేల ఎకరాలు బొగ్గు కలిగిన భూమిని ఇచ్చారన్నారు. పాకిస్తాన్ సరిహద్దులోని గుజరాత్ లో గల కచ్చి ప్రాంతంలో సోలార్ విందు ఎనర్జీ ప్రాజెక్టు కోసం లక్ష 94 వేల ఎకరాలను మోడీ గౌతమ్ అదానికి కట్ట పెట్టారన్నారు. మోడీకి బినామీ అదాని అన్న మాజీ ఢిల్లీ ముఖ్యమంత్రి క్రేజీవాల్ ను మోడీ జైలులో పెట్టారన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యత అన్నారు. కార్యక్రమానికి ముందుగా స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతి పురస్కరించుకొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రైతాంగ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసిన ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డిని అతిథుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, ఏపీ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి లలిత కుమారి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కోదూరి నాచారం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి చూసి పార్టీలో చేరుతున్నాం







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 23)

కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని వాక గ్రామానికి పొడమేకల చెంచయ్య, తిరుపతి, రమేష్, సుబ్బయ్య, బూచి మల్లికార్జున సన్నిబోయిన బాలయ్య పొడమేకల కృష్ణ కుటుంబాల వారు వైసీపీ పార్టీ రాజీనామా చేసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ముందుగా పార్టీలో చేరిన అందరికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలియజేశారు.. పాత , కొత్త నాయకులందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో శ్రమిస్తున్నారని , వారి అభివృద్ధిలో భాగస్వామ్యం కావటానికి పార్టీలో చేరుతున్నామని పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, వాయల శ్రీను, పాదాల మురళీకృష్ణ, టి శ్రీకాంత్, పి సుబ్రహ్మణ్యం, పెల్లేటి శ్రీను, పాదాల జాలిరెడ్డి, పి చిరంజీవి పాల్గొన్నారు.

# ఉబ్బా అశోక్‌కు ఘన సత్కారం







# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం



ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణారెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క రూపాయికే భూగర్భ డ్రైనేజీ కనక్షన్



సాధ్యమన్నారు. అదేవిధంగా గ్రీన్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రం లోని అన్ని మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి లక్ష్యం గా పనిచేస్తున్నామన్నారు. తమది చేతల ప్రభుత్వ మని చెప్పిన ప్రతి పనిని ఆచరణలో చేసి చూపిస్తామన్నారు.రాబోయే జూన్ మాసం బడులు ప్రారంభించే నాటికి అన్నింటిలో ఆట వస్తువులు జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేస్తా మన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు అభివృద్ధి అంటే నారాయణ, నారాయణ అంటే అభివృద్ధి యని, అభివృద్ధి ప్రదాత నారాయణ అని జనం జేజేలు పలకడం విశేషం. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, ఇతర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కమ్మ సంఘాలన్నీ ఐక్యంగా ఉండాలి





## ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 23)

ఒంగోలులో ఉభయ తెలుగు రాష్ట్రాల కమ్మ ప్రముఖుల ఆత్మీయ సమావేశం స్థానిక వికెబి రెసిడెన్సీలో జరిగింది. ఈ సందర్భంగా కమ్మ సంఘం ప్రముఖులు మాట్లాడుతూ ప్రముఖులు మాట్లాడుతూ కమ్మ సంఘాలన్నీ ఒకే వేదిక ఏర్పాటు చేసుకుని ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, వైద్యం, ఉపాది లక్ష్యంగా పని చేయాలని అన్నారు. కార్యక్రమానికి ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరి సత్యనారాయణ, హైదరాబాద్ గన్ని భాస్కర రావు, తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరాం, రాజమండ్రి జీవీ రాయుడు, గుంటూరు కొత్తపల్లి రమేష్ చంద్ర , గుంటూరు జస్టిస్ చల్లా కొండయ్య, సామినేని కోటేశ్వరరావు , అక్కిన ముని కోటేశ్వరరావు, టిటిడి బోర్డు సభ్యులు గుమ్మడి రామకృష్ణ , విజయవాడ మండలపు జగదీష్ , హైదరాబాద్ కనకమెడల కళ్యాణ్ చక్రవర్తి , రావుల పద్మజ, బోడపాటి వెంకట్, మండవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా మండవ రమ వ్యవహరించారు.



# మూడు నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు

**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**
**సంగంలో ఐటిఐ కళాశాల ప్రారంభోత్సవం**
**బీసీ బాలికల రెసిడెన్షియల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన**
**200 పడకల ఆసుపత్రిగా ఆత్మకూరు జిల్లా ఆసుపత్రి**
**హాజరుకానున్న మంత్రులు నారా లోకేష్, సత్య కుమార్ యాదవ్, నారాయణ**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 23)

రాబోయే మూడు నెలల్లో ఆత్మకూరు నియోజకవర్గానికి సంబంధించి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్టు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ఆదివారం ఆత్మకూరులో మంత్రి మీడియాతో మాట్లాడుతూ సంగంకు మంజూరై భవనాలు లేక ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న ఐటిఐ కళాశాలను సంగంలోనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామన్నారు. లాంకో ఇండస్ట్రీస్ అధినేత రాజగోపాల్ రెడ్డి వారి తండ్రి జ్ఞాపకార్థం సంగంలో వున్న ఎనిమిది కోట్ల విలువైన భవనాలను ప్రభుత్వానికి అప్పగించారని, ఈ మేరకు లేఖను కూడా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు అందజేసినట్లు తెలిపారు. మూడు నెలల్లో ఈ భవనాల్లో ఐటిఐ కళాశాల ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు. ఆత్మకూరులో వంద పడకల ఆసుపత్రిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిగా మారుస్తూ గతంలో ఉత్తర్వులు ఇచ్చామని, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లా ఆస్పత్రిగా ప్రకటించేందుకు ఆత్మకూరుకు విచ్చేయున్నారని, విడతల వారీగా 50 పడకల చొప్పున ప్రతి ఏడాది పెంచుకుంటూ 200 పడకల ఆసుపత్రిగా ఆత్మకూరు ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని మంత్రి ప్రకటించారు. అలాగే ఇప్పటికే ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభమైన బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను అప్‌గ్రేడ్ చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని, ఆ మేరకు బాలికల రెసిడెన్షియల్ కళాశాల ఏర్పాటు కోసం భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి చెప్పారు. మున్సిపల్ శాఖ నుంచి ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు 53 కోట్ల నిధులు మంజూరైనట్లు మంత్రి చెప్పారు. రాబోయే మూడు నెలల్లో మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ, సత్య కుమార్ యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల సహాయ, సహకారాలతో ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మంత్రి వెంట ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## నేడు మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**తహసీల్దార్ టి శ్రీనివాసులు**

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 23)

మండల కేంద్రమైన ఉలవపాడు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రతి సోమవారం జరిగినట్లు జరుగుతుందని, కావున ఉలవపాడు మండల ప్రజలు ఈ అవకాశం ఉపయోగించుకో వలసిందిగా మండల రెవెన్యూ తహసీల్దార్ టి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## గుండెపోటుతో పంచాయతీ కార్యదర్శి పొదిలి ప్రసాద్ మృతి



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, మార్చి 23)

మండలంలోని పెదారికట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి పొదిలి ప్రసాద్ శనివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. చాలా ఏళ్లుగా ఆయన కొనకనమిట్ల మండలంలో పనిచేస్తున్నారు. గతంలో మునగపాడు, వెలిగండ్ల, సిద్ధవరం, గొట్లగట్టు, గ్రామాలకు పంచాయతీ కార్యదర్శిగా పనిచేశారు. ఈ మధ్య తరచూ పని ఒత్తిడితో ఆందోళన చెందుతున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతికి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సంతాపం తెలియజేశారు.

## పోలేరమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యేలు అన్నా జంకే



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 23)

మార్కాపురం మండలం కొలభీమునిపాడు గ్రామంలో శ్రీ పోలేరమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకే వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం మహిళలకు నిత్యవసర వస్తువులు అందజేత





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 23)

పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని పేద ముస్లిం మహిళలకు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి , సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాస్ నిత్యావసర వస్తువులు అందజేశారు. ప్రతి ముస్లిం కుటుంబాలు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే దైవ ప్రవక్త సందేశాన్ని ఆచరిస్తూ ప్రతి సంవత్సరం పేద మహిళలకు రంజాన్ పండుగను పురస్కరించుకొని నిత్యవసర వస్తువులు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ జానీ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ ఫారుక్, పట్టణ టిఎన్‌టియుసి అధ్యక్షులు షేక్ అక్బర్ బాషా, లగడపాటి శ్రీనివాస్ యువత, మరియు ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామస్వామి దేవస్థాన శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 23)

మార్కాపురం పట్టణం నందు శ్రీ కోదండ రామస్వామి దేవస్థాన శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవానికి మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్‌ని దేవస్థాన కమిటీ సభ్యులు ఆహ్వానించడం జరిగింది.



# భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శనీయం

**ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 23)

సర్దార్ భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శప్రాయమని ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి జి.ఈశ్వరయ్య అన్నారు. భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ 94వ వర్ధంతి కార్యక్రమాన్ని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం మల్లయ్య లింగం భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన వ్యక్తి సర్దార్ భగత్ సింగ్ అని స్వాతంత్రం మా జన్మ హక్కుని, నా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వనని శబదం చేస్తూ స్వాతంత్ర ఉద్యమానికి కొత్త ఊపులు తీసుకొచ్చిన భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలు చేర్చి విద్యార్థులకు యువతకు భగత్ సింగ్ జీవిత పాఠాలను నేర్పాలని ఆయన కోరారు. ఈరోజు దేశానికి స్వాతంత్ర తీసుకురావడానికి 23 సంవత్సరాల యవ్వన వయసులో చిరునవ్వుతో ఉరుకొయ్యను ముద్దాడిన ధీరుడు భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించకపోవడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనని సావర్కర్ ఈ దేశ విరోచత ఉద్యమకారుడుగా బిజెపి అభివర్ణించడం, ఆయన చిత్రపటాన్ని పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో పెట్టడం ఎంతవరకు సమంజసం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆయన అన్నారు. దేశంలో ఉన్న యువత భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లను ఆదర్శంగా తీసుకొని దేశ సమైక్యతకు పాటుపడాలని, విద్యా,ఉపాధి కొరకు మరోసారి దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు పి. పవన్ కళ్యాణ్, ఎస్ రామాంజి, ఏఐఎస్ఎఫ్, వైఫ్ నాయకులు పురిని రాంబాబు, సుబ్బారావు, గులాం హుస్సేన్, మాజీ నాయకులు కే వీరారెడ్డి, ఆర్ వెంకట్రావు, అందే నాసరయ్య, కొత్తకోట వేంకటేశ్వర్లు, ఎం రమేష్ బాబు, డి శ్రీనివాస్, యస్ డి మౌలాలి, కృష్ణగౌడ్, శ్రీరామ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో ఇఎస్ఐ హాస్పిటల్ స్థాపించాలి

**పార్లమెంటులో కోరిన మాగుంట**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 23)

ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి రూలు 377 కింద ఒంగోలులో ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ ఏర్పాటుపై పార్లమెంటులో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 26 జిల్లాలు ఉండగా, కేవలం 12 జిల్లాలలో మాత్రమే ఇ.ఎస్.ఐ. వైద్యశాలలు ఉన్నాయని, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం వున్న ప్రకాశం జిల్లాలో 3,003 చిన్న, మధ్యతరహా, పెద్ద కర్మాగారాలలో 86,000 మంది ఉద్యోగ కార్మికులు ఉన్నారని, జిల్లా కేంద్రం ఒంగోలులో ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ లేకపోవుటచే ప్రైవేటు వైద్యశాలలలో చికిత్స ఖర్చులు భరించలేక వారంతా చాలా ఇబ్బందిపడుచున్నారని తెలిపారు. దీంతో ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ కార్మికులు, కార్మిక సంఘాలు సంవత్సరాల తరబడి ఒంగోలులో ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ స్థాపించాలని కోరుతున్నారని, కనుక జిల్లా అధిక విస్తీర్ణం, ఎక్కువ కర్మాగారాలు, హెచ్చు కార్మికులు - వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఒంగోలు జిల్లా కేంద్రంలో ఈ.ఎస్.ఐ. హాస్పిటల్ స్థాపించాలని కోరారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో షాహిద్ దివాస్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 23)

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు (ఆదివారం)న చదవటం మాకిష్టం కార్యక్రమం, అమరుల త్యాగాలకు గుర్తుగా షాహిద్ దివాస్ సందర్భంగా భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపగ్రంధ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాసకులు జాలాది మోహన్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ప్రాణత్యాగం చేసిన నాటి రోజునే వారి జ్ఞాపకార్థం షాహిద్ దివాస్ గా జరుపుకుంటున్నామని, భరత భూమి దాస్య శృంఖలాలను విడిపించటానికి భగత్ సింగ్, సుఖదేవ్ , రాజ్ గురు ఇరవై మూడు ఏళ్ల వయసులోనే అసమాన పోరాటం చేసి ప్రాణత్యాగం చేశారని, ఆ ముగ్గురు వీరులు నాటితరానికే కాదు, నేటి యువతకు కూడా ఆదర్శం అన్నారు. ఉరికంబం ఎక్కడానికి ముందు కూడా ముఖంలో చిరునవ్వు చేరగనివ్వని ఈ యోధులు ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ చావును కూడా ఎంతో ఆనందంగా స్వీకరించారని, భరతమాతను బ్రిటిషర్ల చెర నుంచి విడిపించి, దేశం కోసం పోరాడిన అత్యంత గొప్ప విప్లవకారుల్లో భగత్ సింగ్ ఒకరన్నారు. ఆ విప్లవ వీరుడ్ని షాహిద్ భగత్ సింగ్ అని పిలుస్తారని అన్నారు. విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్రం సిద్ధించగలదని భావించిన దార్శనికులు భగత్ సింగ్ అనిక్షమాభిక్ష పిరికివారి చర్య అని ఉరికొయ్యను ముద్దాడిన యోధుడు భగత్ సింగ్, ఉరికంబంపై ఉన్నప్పుడు దేవుడిని తలచుకోమంటే ప్రజలకు కష్టాలు ఇస్తున్నందుకు నేను దేవుడిని చాలాసార్లు తిట్టాను. ఇప్పుడెలా స్మరిస్తాను అన్న హేతువాది భగత్ సింగ్. తుదిశ్వాస వరకు సమాజంలో పెరుగుతున్న మతతత్వ న్ని విమర్శించిన నాస్తికవాది భగత్ సింగ్ అని జాలాది మోహన్ అన్నారు. మూఢనమ్మకాలకు పెట్టుబడిదారి వ్యవస్థకు, భూస్వామ్య సమాజానికి, కులమతతత్వాలకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాలకు భగత్ సింగ్ పోరాట పటిమ స్ఫూర్తినిస్తునే ఉంటుందని కవి, రచయిత జాలాది మోహన్ అన్నారు. అనంతరం చదవటం మాకిష్టం కార్యక్రమంలో పిల్లలతో పుస్తక పఠనం చేయించడం జరిగింది. అనంతరం పిల్లలతో నీతి కథలు సొంతంగా చెప్పించటం, చదివించడం జరిగింది. చివరగా పిల్లలకు డ్రాయింగ్ క్రాయన్స్ బహుమతిగా మోహన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, పి. ఇమ్మానుయేలు, యస్ అనిల్ బాబు, పి దయామణి, లక్ష్మి, పాఠకులు, పిల్లలు పాల్గొన్నారు.





# భూ పోరాటాలే ప్రధాన ఏజెండా

## పోరాటాల ద్వారా పార్టీ శ్రేణులు ప్రజలకు మరింత చేరువ కావాలి

## ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కూటమి ప్రభుత్వం విఫలం

## సిపిఐ ప్రకాశం జిల్లా సమితి సమావేశంలో గుజ్జుల ఈశ్వరయ్య

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 23)

ఏప్రిల్ మాసమంతా భూ పోరాటాలే ప్రధాన ఎజెండా అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. సిపిఐ ప్రకాశం జిల్లా సమితి సమావేశం ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సమావేశాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఈశ్వరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఏప్రిల్ మాసంలో నివేశిత స్థలాల కోసం పోరాటం, సాగు భూమికై పోరాటం, టిడ్కో గృహాల సాధనకై పోరాటం నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గ్రామీణ ప్రాంతంలో పేదవారికి మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారులకు వచ్చిన తర్వాత ఈపాటికే పట్టాలు తీసుకున్న వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వమని మాట మార్చారన్నారు.






జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో 32 లక్షల మందికి ఈపాటికే నివేశిత స్థలాలు ఇచ్చిందన్నారు. అయితే ఇప్పటికీ ఆయా స్థలాలలో ఇంటి నిర్మాణాలు జరగలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు చొంతున నివేశిత స్థలాలు ఇవ్వాలన్నారు. అలాగే ఈపాటికి పట్టాలు పొంది సాగు భూమికి నోచుకోని పేదలు సాగు భూమిక అర్జీలు పెట్టుకోవాలన్నారు. అర్థాంతరంగా నిలిచిపోయిన టిడ్కో గృహాలను వెంటనే పూర్తి చేసి వాటిలో మౌలిక సదుపాయాలు కల్పించి డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఆదిలోని హంసపాదుగా మారిందన్నారు. కేవలం జిల్లాల పరిధిలోనే ఉచిత ప్రయాణాలకు అనుమతిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొనటం దుర్మార్గమన్నారు. అమ్మకు వందనం ఎక్కడ అన్నారు. సమస్యలపై వచ్చిన ప్రజలను పోరాటాల ద్వారా పార్టీకి చేరువ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో పెరుగుదలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. నిర్మాణాత్మకమైన పోరాటాల ద్వారానే పార్టీ ప్రజల మన్ననలు పొందవచ్చు అన్నారు. పార్టీ రాష్ట్ర మహాసభలు నిర్వాణకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలన్నారు. ఏప్రిల్ 10న ఒంగోలులో జరిగే భూ పోరాటంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ హాజరు అవుతారని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ మాట్లాడుతూ ఏప్రిల్ 8, 9, 10 తేదీల్లో జిల్లాలోని అన్ని డివిజన్ కేంద్రాల్లో నిర్వహించే ఇళ్ల స్థలాల పోరాట కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొనాలని పిలుపునిచ్చారు. పార్టీ వంద సంవత్సరాల పండుగలు పురస్కరించుకొని పార్టీ ప్రతి ఒక్క శాఖ 100 మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభలు చరిత్రలో నిలిచిపోయేలా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలి అన్నారు. అమరవీరుల ను స్మరించుకుంటూ ర్యాలీలో సేవలనుఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, అందె నాసరయ్య, డి శ్రీనివాస్, ఎం విజయ, ఆర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ భగత్ సింగ్ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలి

### ఏఐవైఎఫ్ మాచర్ల నియోజవర్గ కార్యదర్శి రంగస్వామి




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 23)

సర్దార్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి రంగస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో యువకులను సమీకరించి స్వాతంత్ర ఉద్యమంలో వీరోచితమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల ఆశయాలను ఈనాటి యువత ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం అభివృద్దే నా లక్ష్యం

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 23)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని 16వ వార్డులో ఎస్సీ, ఎస్టీలకు స్మశాన వాటిక ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత 30 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలో ఎస్సీలకు ఎస్టీలకు స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కానీ మాట ఇచ్చిన 30 రోజుల్లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అధికారులతో మాట్లాడి స్మశానానికి స్థలం కేటాయించడం ఆయన దళిత పక్షపాతి అనడానికి నిదర్శనమని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇటీవలే ముఖ్యమంత్రికి మార్కాపురం పట్టణానికి అండర్ డ్రైనేజ్, మార్కాపురం చెరువు కట్టను ట్యాంక్ బండ్‌గా మార్చడానికి ప్రతిపాదనలు పంపానన్నారు. త్వరలోనే మార్కాపురం జిల్లా సాధిస్తానని, దీని ద్వారా మార్కాపురం పట్టణం పూర్తి అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఒంగోలులో సిపిఐ రాష్ట్ర మహాసభలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 23)

> **ఆగస్టులో నిర్వహించేందుకు ఏర్పాట్లు**
> **జిల్లాలో సిపిఐది ప్రజల పక్షాన వీరోచిత పోరాటాల చరిత్ర**
> **పేదలకు పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు,**
> **గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు భూమి ఇవ్వాల్సిందే**
> **ఒంగోలులో 22 వేల మంది లబ్ధిదారులకు**
> **రెండు సెంట్లు చొప్పున భూమి పంపిణీ చేయాలి**
> **ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం హామీ ప్రకారం రూ. 4 లక్షలు ఇవ్వాలి**
> **ఏప్రిల్ 10న పేదల పక్షాన సిపిఐ భూ పోరాటం**
> **ఒంగోలు రానున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**
> **మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**
> **గుజ్జుల ఈశ్వరయ్య వెల్లడి**

పోరాటాల పురిటి గడ్డ ప్రకాశం జిల్లా ఒంగోలులో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు ఆగస్టులో నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ వంద సంవత్సరాల ఉద్యమ చరిత్ర గలిగిన సిపిఐ రాష్ట్ర మహాసభల నిర్వహణకు ఒంగోలు సిద్ధమవుతుందన్నారు. జిల్లాలోని కమ్యూనిస్టు పార్టీ నాయకులు, పూర్వపు కార్యకర్తలు, సిపిఐ ఉద్యమ అభిమానులు, అందర్నీ కలుపుకొని త్వరలో సమావేశం నిర్వహిస్తామన్నారు. జిల్లాలో సిపిఐది వీరోచిత పోరాటాలు నిర్వహించిన చరిత్ర అన్నారు. పేదలకు భూములు పంపిణీ చేసిన చరిత్ర అన్నారు. సాంఘిక దురాచారాలను నిర్మూలించేందుకు పోరాడిన చరిత్ర అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కోసం, వ్యవసాయం కోసం, పారిశ్రామిక అభివృద్ధి కోసం, విద్య వైద్య ఉపాధి కోసం నిరంతరాయంగా ప్రజల ఏజెంట్ అని తమ ఎజెండాగా మార్చుకుని పాలకుల మెడలో ఉంచుతూ తన శక్తినంతా కూడగట్టుకుని వీరోచిత పోరాటాలు నిర్వహించిన పార్టీ అన్నారు. రాష్ట్ర మహాసభల నిర్వహణకు ప్రజలు పార్టీని తమ అక్కున చేర్చుకొని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. రాష్ట్రంలో 9 నెలల పాలనలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. పేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తానన్న హామీని గాలికి వదిలేసిందన్నారు. గతంలో ఎటువంటి ఇంటి స్థలం పొందని వారితో మాత్రమే ఇంటి స్థలం ఇస్తానని మాట మార్చింది అన్నారు. ఇంటి నిర్మాణం కోసం రూ. 4 లక్షల హామీని పూర్తిగా మరిచిందన్నారు. ఈపాటికి ఇంటి నిర్మాణం సగంలో నిలిచిపోయిన వారికి ఎస్సీలకు రూ. 70 వేలు, ఎస్టీలకు లక్ష, బీసీలకు రూ. 50 వేలు ఏ ప్రాతిపదికన ఇస్తారో స్పష్టం చేయాలన్నారు. కొత్తగా నాలుగు లక్షలతో కలిపి ఇస్తారా, లేక పాత విధానాన్ని కొనసాగిస్తారో చెప్పాలన్నారు. ఏప్రిల్ 10వ తేదీన గత ప్రభుత్వ హయాం కాలంలో ప్రభుత్వం ఇచ్చిన 22,000 మంది లబ్ధిదారుల పక్షాన సిపిఐ భూ పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన భూమి లే అవుట్లను పరిశీలిస్తామన్నారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 సెంట్లు చొప్పున లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో లబ్ధిదారుల పక్షాన సిపిఐ ఎర్రజెండాలు పాతుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ హాజరవుతారని తెలిపారు. మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, డి శ్రీనివాస్, అందె నా సరయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతరానికి స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు

### సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి

### భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించిన సిపిఐ ప్రజాసంఘాల నాయకులు




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 23)

భారత జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ దేశ స్వాతంత్రం కోసం ఉరికొయ్యను ముద్దాడిన యువ కెరటం భగత్ సింగ్ 94వ వర్ధంతి సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి సురేష్‌తో పాటు ప్రజాసంఘాల నాయకులు పూలమాలవేసి నివాళులర్పించి ఆయన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఉరకలేస్తున్న యువ రక్తంతో భారతమాత బానిస సంకెళ్ల తెంచాలని ఏకైక లక్ష్యంతో ఆంగ్లేయులు భారతదేశం నుండి వెళ్లిపోవాలన్న ఏకైక లక్ష్యంతో ఆంగ్లేయులను అదరగొట్టిన భగత్ సింగ్ లాంటి యువ కెరటాలు ప్రస్తుత సమాజానికి ఎంత అవసరమని అన్నారు. భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని నేటి తరం యువతీ, యువకులు పేదల సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాషువా సేవా సంస్థ వ్యవస్థాపకులు ముప్పవరపు కిషోర్, ఏఐటీయూసీ కార్యదర్శి ఎర్రంశెట్టి ఆనందమోహన్, ఏ ఐ వై ఎఫ్ ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరి మాధవరావు, సిపిఐ కార్యవర్గ సభ్యులు బొల్లోజుల బాల బ్రహ్మాచారి, పెయింటర్స్ బ్రహ్మయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఒంగోలు పోలీసులు

### అనాథ వృద్ధుడికి సేవలు

### ఒంగోలు పోలీసులను అభినందిస్తున్న ప్రజలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 23)

ఫ్రెండ్లీ పోలీసింగ్ నినాదానికి మారుపేరుగా ఒంగోలు పోలీసులు నిలిచారు. తమ మానవత్వంతో పండు వృద్ధుడికి సేవలు చేయటమే కాకుండా, జిల్లా ప్రజల మన్ననలు పొందుతున్నారు. వివరాల్లోకి పోతే ఒంగోలు కర్నూల్ రోడ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద ఒక వృద్ధుడు దీనస్థితిలో ఉన్నారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ హెడ్ క్వార్టర్ గేట్ దగ్గర డ్యూటీలో ఉన్న పోలీసులు హెడ్ కానిస్టేబుల్ అక్బర్ సాహెబ్ , డబ్ల్యూహెచ్జి జాన్సీ, పీసీ యోగినారాయణ చలించిపోయి ఆ పెద్దాయనకి సపర్యలు చేసి మానవత్వం చాటుకున్నారు. వృద్ధుడు ఊరు పమిడిపాడు,పేరు వెంకటేశ్వలు రెడ్డి.అతని బంధువులు వారం క్రితం బైక్‌పై తీసుకొచ్చి అక్కడ వదిలేసి వెళ్లారని స్థానికులు చెబుతున్నారు.

# భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌లకు ఏఐఆర్‌టిడబ్ల్యుయఫ్ నివాళులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 23)

రవాణా రంగం ప్రైవేటు కానివ్వమని ఛలో డిల్లీ కార్యక్రమంలో భాగంగా జి.టి.లో ప్రయాణిస్తున్న రవాణా రంగం కార్యకర్తలు భగత్ సింగ్ వర్ధంతి జరిపారు. కార్యక్రమానికి దాసరి మల్లికార్జున రావు అధ్యక్షత వహించారు. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు గంటెనపల్లి శ్రీనివాసులు, యం అయ్యపరెడ్డి ప్రసంగించారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాన్ని నిర్మించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బివి రావు, అంజయ్య, డికె రావు, వెంకటేశ్వరరావు, హరిబాబు, విజయ కుమార్, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మానవత శాఖ ఆధ్వర్యంలో నెలవారీ సమీక్ష సమావేశం







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 23)**

పొదిలి మానవత శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నెల వారీ సమీక్షా సమావేశం మండల ఛైర్మెన్ ముప్వల పార్ధసారధి అధ్యక్షతన జరిగింది. ముందుగా సంస్థ డైరెక్టర్‌లలో ఒకరైన అప్పల వెంకట సత్యనారాయణ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అల్పాహర విందుతో మొదలైన కార్యక్రమంలో ఇప్పటివరకు ఈ నెలలో చేసిన పలు కార్యక్రమాలను ఖర్చుల వివరాలను సోమిశెట్టి చిరంజీవి సభ్యులకు వివరించారు.పలువురు కమిటీ సభ్యులు ఈ నెలలో చేయవలసిన పలు కార్యక్రమాలను గూర్చి సభ్యులకు తెలియచేశారు. అనంతరం అప్పల సత్యం దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్మాణంలో వున్న మానవత నూతన కార్యాలయంను కమిటీ సభ్యులు సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## వైఎస్ జగన్ పాకెట్ స్టికర్స్ ఆవిష్కరణ




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 23)**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం పాకెట్ స్టికర్స్ ఆవిష్కరణ హైదరాబాద్‌లో ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజక వర్గం ఐటీ విభాగం అధ్యక్షుడు పోసిన రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐటీ విభాగం పాకెట్ స్టికర్స్ ప్రకాశం జిల్లా ఐటీ విభాగం అద్యక్షులు దొండేటి నాగేశ్వర రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీ విభాగం జిల్లా నాయకులు అల్లు సదాశివారెడ్డి, వెన్నా సాయినాథ్ రెడ్డి, కొల్లి నాగేశ్వర రెడ్డి , సాదుల సుబ్బారెడ్డి , వేన్నా కాశీశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను పరామర్శించిన మంత్రులు గొట్టిపాటి, అనగాని



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 23)**

మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్‌లు ఆదివారం పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఫరూక్ ఇంటికి వెళ్లి ఇరువురు మంత్రులు మంత్రితో మాట్లాడారు. కాగా ఇటీవల మంత్రి ఫరూక్ సతీమణి షెహనాజ్ ఆనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫరూక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మంత్రులు గొట్టిపాటి, అనగాని ధైర్యం చెప్పారు.

## తెలుగు ఉపాధ్యాయురాలు ఆత్మహత్య



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 23)**

మార్కాపురం కొండేపల్లి రోడ్డులోని తన నివాసంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పద్మజ (52) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పద్మజ తెలుగు ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఆత్మహత్యకు గల కారణాలను దర్యాప్తు చేపట్టారు.

# మత్స్యకార గ్రామాల భాగస్వామ్యంతో వాలీబాల్ టోర్నమెంట్

## రామాయపట్నం కోస్టల్ సెక్యూరిటీ, పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహణ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 23)**

మండల పరిధిలోని రామాయపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, అడిషనల్ ఎస్పీ జిబిఆర్ మధుసూదన్ రావు, డీఎస్పీ జె గోవిందరావు పర్యవేక్షణలో, రామాయపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ సీఐ జి శివన్నారాయణ ఆధ్వర్యంలో మత్స్యకార గ్రామాల భాగస్వామ్యంతో ఈ నెల 22వ తేదీ, ఈ నెల 23వ తేదీలలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్‌లో భాగంగా రెండో రోజు ఆదివారం క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ, ఆర్ఎస్ కిషోర్ కుమార్ , ప్రత్యేక అతిథిగా అవనిగడ్డ నాగయ్య (రామయ్య పట్నం పల్లె పాలెం), రామయ్యపట్నం సర్పంచ్ అవనిగడ్డ వెంకటేశ్వర్లు, రామయపట్నం గ్రామ ప్రముఖ వ్యక్తి అవనిగడ్డ కృష్ణారావు, మత్స్యకార సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆవుల వెంకటరమణ (చాకిచర్ల పెద్ద పట్టపు పాలెం), మత్స్యకార సంక్షేమ సంఘం సెక్రటరీ తూపిలి రవి (చాకిచర్ల పెద్ద పట్టపు పాలెం), వాయిల తిరుపతి (చాకిచెర్ల పెదపట్టపాలెం), జెసి వెంకటేశ్వర్లు (కావలి), ఆవుల పోలయ్య (పెద్ద పట్టపు పాలెం), జట్టి నరేంద్ర (చాకిచెర్ల) తదితరులు అతిథులుగా హాజరయ్యారు. అంతేగాక రామయ్య పట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని 27 మత్స్యకార గ్రామాల నుంచి సర్పంచులు, కాపులు ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరై విజయవంతం చేశారు. ప్రళయ కావేరి రామ్మూర్తి (చాకిచెర్ల పెదపట్టపాలెం) ఎంపైర్‌గా బాధ్యతలు వహించి మ్యాచులు జరపడంలో ముఖ్యపాత్ర పోషించారు. ఈ టోర్నమెంట్‌లో మత్స్యకార గ్రామాల నుండి మొత్తంగా 16 టీంలు పాల్గొనగా విన్నర్‌గా శ్రీరాంపురం టీం నిలవగా, రన్నర్రప్‌గా చాకిచెర్ల చిన్నపట్టపుపాలం టీం గెలుపొందింది. థర్డ్ ప్లేస్ బట్టిసోమయ్యపాలెం టీం, ఫోర్త్ ప్లేస్ క్రాంతి నగర్ టీంలు దక్కించుకున్నాయి. ఫస్ట్ ప్రైజ్ గా రూ.15000, షీల్డ్ కప్, సెకండ్ ప్రైజ్‌గా రూ.12000, షీల్డ్ కప్, థర్డ్ ప్రైజ్‌గా రూ.8000, షీల్డ్ కప్, ఫోర్త్ ప్లేస్ ప్రైజ్ మనీ 5000 బహుకరించడం జరిగింది. అంతేగాక బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును బట్టి సోమయ్య పాలెం గ్రామానికి చెందిన రాజు గెలుచుకున్నాడు. ఈ రెండు రోజులు ఆటగాళ్లకు ప్రేక్షకులకు, ముఖ్య అతిథులకు అందరికీ టిఫిన్ , భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఆటగాళ్లు, ప్రేక్షకులు, ముఖ్య అతిథులు అందరూ కలిపి మొదటి రోజు 300 మంది రెండో రోజు 500 మంది మొత్తంగా 800 మంది వరకూ ఈ టోర్నమెంట్లో పాల్గొన్నారు.









# పట్టణంలో ట్రాఫిక్ సమస్య నివారణకు చర్యలు

### ఎంఐజి లేఔట్‌లో ఎక్కువ మందికి ప్రజలకు భాగస్వామ్యం
### ముఖ్యమంత్రి సహాయ నిధి కింద
### 20 మంది లబ్ధిదారులకు 20.50 లక్షల చెక్కుల పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 23)**



కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో చాలా రోజుల నుంచి ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని, ఆ సమస్య నివారణకు పట్టణంలోని పామూరు రోడ్డు సర్కిల్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి మహాదేవపురం రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కందుకూరు పట్టణంలో కోట్లాది రూపాయలతో వెచ్చించిన ఎం.ఐ. జి లేఔట్ మిగతా నియోజకవర్గాల కంటే ధరలు అధికంగా ఉన్నందువలన, ధరలను మార్పు చేయాలని గౌరవ మునిసిపల్ శాఖ మంత్రి పి నారాయణని కోరడం జరిగిందని , త్వరలో ప్రజలకు అందుబాటు ధర లోకి తిరిగి ప్లాట్లను తీసుకురావడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యం కోసం ఆసుపత్రులకు డబ్బు ఖర్చు చేసిన వారికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా చేయూతనివ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు.. అధికారులకు వచ్చిన కొద్ది నెలలోనే అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకురావటం తీసుకురావడం చంద్రబాబుకే సాధ్యమైంది అన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులందరు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, కూనం నరేంద్ర, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 23)**

మండలంలోని గ్రామ పంచాయతీలలోని ప్రజలు వారు చెల్లించాల్సిన ఇంటి పన్నులను, ఇతర పన్నులను సకాలంలో చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మండల ఈవోపిఆర్డీ కె నాగేశ్వరరావు కోరారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు చేపడుతున్న పన్నుల వసూళ్ల కార్యక్రమంలో ఆయన పాల్గొంటూ పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, గ్రామాలలోని వ్యాపారస్తులు వారు చెల్లించాల్సిన పంచాయతీ పన్నులను చెల్లిస్తే పంచాయతీలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన చేపట్టవచ్చునన్నారు. కనుక ప్రతి ఒక్కరూ వారు చెల్లించాల్సిన పన్నులు చెల్లించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. అదేవిధంగా కార్యదర్శులు కూడా ప్రజలకు అవగాహన కల్పించి బిల్లులు వసూలు కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.




## యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 23)**

యుటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన ఆదివారం భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు హాజరై భగత్ సింగ్ గురించి మాట్లాడుతూ భగత్ సింగ్ రోజు తన కన్న తండ్రికి రాసిన ఉత్తరాన్ని గురించి మాట్లాడినారు కొడుకునైనందుకు మీ ఆశల్ని, ఆకాంక్షల్ని గౌరవిస్తానన్నారు. కానీ, మీకన్నా ముందు ఈ మాతృభూమి రుణం తీర్చుకునే హక్కు నాకు లేదంటారా? నేను బ్రిటీషర్లపై చేసిన దాడిని నేరంగా భావించడం లేదు. నాన్నగారూ నా జీవితం మనదేశం కన్నా విలువైనదేమీ కాదు. అసలు ప్రతి యువకుడి జీవితం కూడా ఇలా మాతృభూమి కోసం పాటుపడాలి ఎలాంటి స్వార్థం లేకుండా, ఎలాంటి పారితోషికం ఆశించకుండా నా జీవితాన్ని దేశ స్వాతంత్ర్యం కోసం అర్పించాననే సంతృప్తితో, చిరునవ్వుతో మృత్యువును ఆహ్వానిస్తున్నాను. మానవాళికి సేవ చేయడానికి, పీడితులకు విముక్తి కలిగించడానికి యువతరం ముందుకు వచ్చినప్పుడే నవయుగానికి నాందీ ప్రస్తావన జరుగుతుంది. అన్నారు. పై కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై, జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వీరారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులుఎస్ రవి, జిల్లా కోశాధికారిచిన్నా స్వామి, జిల్లా సహాధ్యక్షురాలుఉమ మహేశ్వరి, మొదలగువారు పాల్గొన్నారు.

## ఘనంగా 'స్ప్రెడ్ న్యూస్' సంపాదకులు రమేష్‌రెడ్డి అంత్యక్రియలు


**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 23)**

ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఆపేజు)ఫౌండర్ మెంబర్, రాష్ట్ర నాయకులు, స్ప్రెడ్ న్యూస్ సంపాదకులు పామూరు జయరమేష్‌రెడ్డి అనారోగ్య కారణాలతో శనివారం నెల్లూరు నారాయణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులు, సభ్యులు ఆదివారం ఉదయం నెల్లూరు నగరంలోని సుజాతమ్మ కాలనీలో ఆయన మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించి ఆయన అంత్యక్రియలలో పాల్గొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆపేజు రాష్ట్ర కో కన్వీనర్ ఉడత రామకృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గట్టుపల్లి శివకుమార్, వెలసిరి కుమార్‌లు మాట్లాడుతూ అందరితో కలసిమెలసి సంతోషంగా నవ్వుతూ, నవ్వించేవారని కొనియాడారు. మాతో 2014 సంవత్సరం నుండి నేటి వరకు ఎడిటర్ రమేష్‌రెడ్డి తమ యూనియన్ అభివృద్ధి కోసం ఎంతో కీలకపాత్ర పోషించారని వివరించారు. ఆయన మరణం తమకు తీరని లోటు అని బాధను వ్యక్తం చేశారు. ఈ అంత్యక్రియలలో యూనియన్ రాష్ట్ర నేతలు ఉడత శరత్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షురాలు సరస్వతి, సరళ, నాయకులు సుంకర సుధాకర్, పిగిలం చక్రధర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సేవాతత్పరుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
ఆత్మకూరులో పండగ వాతావరణంలో
దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు పంపిణీ
విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150 ఎలక్ట్రికల్
ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ
ఇది గొప్ప మధురానుభూతి
ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు
ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 23)**


విశాలమైన మనసు గల గొప్ప సేవాతత్పరుడు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కొనియాడారు. ఆదివారం ఉదయం ఆత్మకూరు పట్టణంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సారథ్యంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీని పండగ వాతావరణంలో నిర్వహించారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రూ. 60 లక్షలు విలువచేసే 150 ఎలక్ట్రిక్ మోటార్ ట్రై సైకిళ్లు మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పంపిణీ చేశారు. వికలాంగుల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ట్రై సైకిళ్లు చేశారు. రూ. 40వేలు విలువచేసే ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను ఉచితంగా అందజేయడం పట్ల తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ నేతలకు దివ్యాంగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు చరిత్రలో సరికొత్త సువర్ణ అధ్యాయానికి వి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శ్రీకారం చుట్టారని చెప్పారు. పండగ వాతావరణం లో వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం ఆత్మకూరు పట్టణంలో అరుదైన విశేషంగా మంత్రి చెప్పారు. ఎంతోమంది పెద్ద పెద్ద వ్యాపారస్తులు ఉన్నప్పటికీ విశాలమైన ఆలోచన దృక్పథం, సేవ స్ఫూర్తి గల వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా ఉండడం జిల్లా ప్రజల అదృష్టంగా మంత్రి పేర్కొన్నారు. ప్రభాకర్ రెడ్డి ఔదార్యం ముందు దివ్యాంగులు తమ బాధలు కూడా మర్చిపోయారని, ఆనందంగా ట్రై సైకిల్ అందుకొని సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఆత్మకూరులో 150 మంది వికలాంగులకు ట్రై సైకిల్ అందించారని, ఇంకా ఎవరైనా అర్హత ఉండి ట్రై సైకిల్ అందని వారి ఉంటే వారికి కూడా అందించాలని ఎంపీ వారి సిబ్బందికి సూచించినట్లు మంత్రి ఆనం పేర్కొన్నారు. గొప్ప మనసుతో మంచి కార్యక్రమాలకు నాంది పలుకుతున్న ఎంపీ వేమిరెడ్డి గారికి ఆత్మకూరు జిల్లా ప్రజానీకం తరపున మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ఇది గొప్ప మధురానుభూతి**
**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు చాలామంది వికలాంగులు తన వద్దకు వచ్చి గ్రామాలకు వాటర్ ప్లాంట్స్ ఇస్తున్నారు కదా, అదేవిధంగా తమకు కూడా ట్రై సైకిళ్లు అందించాలని విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ చెప్పారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చెప్పినట్లు ఎంపీ చెప్పారు. ఇప్పటికే కోవూరులో 250, ఉదయగిరిలో 150,కందుకూరులో 150, ఆత్మకూరులో 150 ట్రై సైకిళ్లు అందించామని, త్వరలోనే మిగిలిన మూడు నియోజకవర్గాల్లో కూడా అందిస్తామని ఎంపీ చెప్పారు. ఆత్మకూరు పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తో ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహించినట్లు ఎంపీ పేర్కొన్నారు. ట్రై సైకిళ్లు అందుకున్న ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి పలకరించినపుడు ఆనందం మధురానుభూతిగా ఉందని, ఇదే స్ఫూర్తితో ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలనే ఆలోచన, సంకల్పం కలుగుతుందని చెప్పారు. దివ్యాంగులందరూ ఈ ట్రై సైకిల్స్‌ను సద్వినియోగం చేసుకొని ఆత్మస్థైర్యంతో జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకి ధన్యవాదాలు

**నియోజకవర్గ కాపు జేఏసీ నాయకుడు తాటి యల్లమంద**




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 23)**

స్వయం ఉపాధి పథకం లబ్ధిదారులకు ఇతర కులాల వారికి 21 నుంచి 60 సంవత్సరాల వరకు పెంచినట్టే కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులస్తులకు వయోపరిమితి పెంచినందుకు అలాగే బీసీలకు దరఖాస్తు చేసుకొనుటకు మూడు రోజులు కాల పరిమితి పెంచినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకి నియోజకవర్గ జేఏసీ నాయకులు తాటి యల్లమంద ఆదివారం ధన్యవాదాలు తెలిపారు.

## బాలస్వామీజీకి ఘన స్వాగతం పలికిన ఉలవపాడు ఆర్యవైశ్యులు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 23)**

రాష్ట్రంలో రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, వ్యాపారస్తులు తమ వ్యాపారాలతో కళ కళలాడుతూ ఉండాలని, హిందూ ధర్మ పరిరక్షణ కోసం పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాల స్వామీజీ) తెనాలి సాలిగ్రామ మఠం ట్రస్ట్ నుంచి తిరుమల వరకు గోవిందుని పద సేవలో మహా పాదయాత్ర చేస్తున్నారు. ఈ మహా పాదయాత్రలో భాగంగా 9వ రోజు ఆదివారం ఉలవపాడు విచ్చేసిన సందర్భంగా ఉలవపాడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాపనపల్లి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఉలవపాడు మండల ఆర్యవైశ్యులు బాల స్వామీజీకి ఘన స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాలతో, గోవింద నామాలతో, జై వాసవి నినాదాలతో స్వామీజీ వెంట గ్రామంలో నడిచారు. ఉలవపాడు లో నూతనంగా నిర్మించబోయే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ స్థలాన్ని స్వామివారు పరిశీలించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దాలి శివ కుమార్ పైడిమర్రి సత్యనారాయణ, ఒక్కలగడ్డ అయ్యప్ప, పచ్చి పులుసు శ్రీనివాసులు, కందగడ్డల గంగాధర్, శ్రీనివాసులు మేడ హనుమంతరావు,బాపనపల్లి మహేష్, గాయత్రీ కొంతమంది ఆర్యవైశ్యులు, కమిటీ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు.

## కంది, మినుము కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 23)**

మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారిణి కె బుజ్జిబాయి కంది, మినుము కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2024-25 ఖరీఫ్, రబీ కంది పంటలకు గిట్టుబాటు ధరగా రు.7550 క్వింటా, మినుము రు.7400 క్వింటా నిర్ధారించారు. మద్దతు ధరలకు అమ్ముకునే రైతులు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో సీఎం యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని, మండలానికి కేటాయించిన పీఏసీఎస్‌ల వద్దా విక్రయించుకోవచ్చని నిర్ధారించారు.

## రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఆకస్మిక పర్యటన

**ఒంటరిగా హెల్మెట్ ధరించి స్కూటర్‌పై**
**అభివృద్ధి పనుల పరిశీలన**
**రాబోయే రోజుల్లో ఆకస్మిక పర్యటనలు**
**కొనసాగిస్తానని స్పష్టీకరణ**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 23)**

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరుగుతున్న 303 అభివృద్ధి పనుల ఆకస్మిక పర్యటనలో భాగంగా ఒక్కడే ఒంటరిగా హెల్మెట్ ధరించి పార్టీ సీనియర్ నేత షంషుద్దీన్‌తో కలిసి 21వ డివిజన్‌లో ఆకస్మికంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పర్యటించారు. 21వ డివిజన్‌లో ప్రారంభమైన



అభివృద్ధి పనుల స్థితిగతులను నేరుగా స్థానిక ప్రజల ఇంటి వద్దకే వెళ్ళి వారినే అడిగి తెలుసుకున్నారు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఇంకేమైనా సమస్యలు ఉన్నా వెంటనే నా దృష్టికి తీసుకుకొని రావాలని,పనులు జరుగుతున్న సమయంలో ఎక్కడైనా ఇబ్బందులు వస్తే నేరుగా నాకే ఫోన్ చేయండని స్థానిక ప్రజలకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో మే 20వ తేదికి పనులు పూర్తికావాలని , సంబంధిత అధికారులను ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశించారు. రూరల్ ఎమ్మెల్యే 21వ డివిజన్ కు చేరుకున్నారని తెలిసి ఎమ్మెల్యే పర్యటిస్తున్న ప్రాంతానికి వచ్చిన స్థానిక డివిజన్ నాయకులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సున్నితంగా వారించారు. రాబోయే రోజులలో కూడా ఎవరికి ఎలాంటి సమాచారం లేకుండానే జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆకస్మిక పర్యటనలు కొనసాగుతాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు.

## 12వ పిఆర్సి కమిషన్ నియమించాలి

**విద్యారంగ సమస్యలు, ఆర్థిక బకాయిల సమస్యలు పరిష్కరించాలి**
**పదోన్నతుల సీనియార్టీ జాబితాలోని తప్పులను సరిచేయాలి**
**ప్రకాశం జిల్లా యుటిఎఫ్ ఆఫీస్ బేరల్ల సమావేశంలో**
**యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 23)**

గత ప్రభుత్వం విద్యారంగంలో జీవో నెంబర్ 117 తీసుకొని వచ్చి పాఠశాలల కుదింపుకు చేసిన ప్రయత్నం ఉపాధ్యాయులలో ఆందోళన చెందారు. నేటి ప్రభుత్వం జీవో నెంబర్ 117 ను రద్దు చేస్తామని ప్రకటించారు. అయితే మూడు, నాలుగు, ఐదు తరగతులు గత ప్రభుత్వంలో హైస్కూల్లో విలీనం చేస్తే ఇప్పుడు మోడల్ ప్రైమరీ పాఠశాలల పేరుతో ప్రక్కనున్న ప్రాథమిక పాఠశాలలలో విలీనం చేస్తున్నారు. దీనివలన వేలాది సింగిల్ టీచర్ స్కూల్స్ గా మారిపోయే ప్రమాదం ఏర్పడింది అందువలన 3,4,5 తరగతులను ఎక్కడ విలీనం చెయ్యొద్దు ప్రతి పంచాయతీకి విలీనంతో సంబంధం లేకుండా ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలి. యూపీ స్కూల్‌లను కొనసాగించాలి. హైస్కూలలో తెలుగు మీడియం కొనసాగించాలి అని అన్నారు. అలాగే ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలు పెండింగ్ లో ఉన్న డి ఏ లు, పిఆర్సి కమిషన్ ఏర్పాటయ్యారని ప్రకటించాలని, గత పిఆర్సి బకాయిలను చెల్లించాలని, సిపిఎస్, పీఎఫ్, ఏపీజిఎల్ఐ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యారంగా, ఆర్థిక సమస్య పరిష్కారానికి యుటిఎఫ్ రాష్ట్ర సంఘం దశల వారీగా సదస్సులు నిర్వహిస్తుందని ఏప్రిల్ 5వ తేదీన తిరుపతిలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని, ప్రకాశం జిల్లా యుటిఎఫ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా ఆఫీస్ బేరల్ల సమావేశానికి జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు కార్యక్రమల నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించి సీనియార్టీ జాబితాలోని తప్పులను సరి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 10వ తరగతి స్పాట్ వాల్యూషన్లో చిన్న పిల్లలు తల్లులుకు, గర్భిణీ స్త్రీలకు వితంతువులకు అనారోగ్య సమస్యలు ఉన్నవారికి, వికలాంగులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఇటీవల నిర్వహించిన బాలోత్సవం జయప్రదం చేసినందుకు, రామిరెడ్డి మెడికల్ క్యాంపు విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా శాఖను అభినందించారు పై కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఓవి వీరారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి జిల్లా సహాధ్యక్షులు ఐవి రామిరెడ్డి, జిల్లా సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, జిల్లా కోశాధికారి ఎన్ చిన్నస్వామి మొదలగు వారు పాల్గొన్నారు.

## బుల్లితెర హీరో వీరెణ్ శ్రీనివాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్ ఎన్ రెడ్డి



**మాజీ డిఆర్‌యుసిసి మెంబర్, సినీనటుడు**

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం డివిజన్ ఇన్‌ఛార్జి, మార్చి 23)**

బుల్లితెర హీరో వీరేన్ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా మాజీ డిఆర్‌యుసిసి మెంబర్, సినీనటుడు ఎం ఎన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ బుల్లితెర హారో వీరేన్ శ్రీనివాస్ చిన్ని స్టార్ మా, శతమానంభవతి ఈటీవీ సీరియల్ హీరోగా నటిస్తు గొప్ప పేరు ప్రఖ్యాతలు పొందారని తెలిపారు. స్నేహానికి విలువనిస్తూ స్నేహం అంటే ఒక అనుబంధం మాత్రమే కాదు, ఒక నిబద్ధత అని దాన్ని నిజంగా అర్థం చేసుకున్న వ్యక్తి విరెన్ శ్రీనివాస్ అని కొనియాడారు. ఆయనకు బుల్లితెర నటుడిగా అనేక విజయాలు దక్కాయన్నారు. ఈటీవీ, జెమిని టీవీ, స్టార్ మా వంటి ప్రముఖ ఛానళ్లలో ప్రసారమయ్యే సీరియల్స్‌తో బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ, తన స్నేహితులను ఏనాడు కూడా మర్చిపోకుండా వారి కోసం సమయం కేటాయించడంలో ప్రత్యేక శైలి అన్నారు. బుల్లితెర మంచి నటుడిగా మాత్రమే కాదు, మంచి మిత్రుడిగా కూడా విరెన్ శ్రీనివాస్ అందరికీ ప్రియమైన వ్యక్తి అని తెలిపారు. వీరేన్ శ్రీనివాస్ నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో విరజిల్లి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, అభిమానుల ప్రేమను పొందాలని ఎమ్ ఎన్ రెడ్డి ఆకాంక్షించారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com